కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 29, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




- ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్రకు ఘన స్వాగతం
- కదిలొచ్చిన బిజేపి శ్రేణులు
- శాలువా కప్పి సత్కరించిన జిల్లా అధ్యక్షుడు కె.వి. రంగాకిరణ్

# గూడెంలో బీజేపీ జోష్...

- ఖమ్మంలో బిజెపి గెలుపు.. అభివృద్ధికి మలుపు
- ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వండి
- ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు





కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి

భారతీయజనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావును జాతీయ పార్టీ ప్రకటించిన అనంతరం గురువారం మొట్టమొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కేవీ రంగాకిరణ్

మిగతా 2లో..

# జర్నలిస్ట్‌పై దాడి..

- కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్ ప్రతినిధి: లోన్ కన్సల్టెన్సీల మోసాలపై కథనాలు ప్రచురించారని ఖమ్మం ఆంధ్రప్రభ క్రైమ్ రిపోర్టర్ నల్లి శ్యాంప్రసాద్ పై కొందరు వ్యక్తులు బుధవారం రాత్రి కారుతో ఢీ కొట్టి, దాడికి పాల్పడ్డారు. బుధవారం రాత్రి తన విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న క్రమంలో ఖమ్మం నగరంలోని దంచలాపురం కొత్త కాలనీ అండర్ బ్రిడ్జ్ సమీపంలో గద్దల ప్రవీణ్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కార్ లో వచ్చి ఢీకొట్టేందుకు ప్రయత్నించాడు. అనంతరం కార్ల నుంచి కిందికి దిగిన గద్దల ప్రవీణ్ మరి కొందరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఉన్న అతడిని బలంగా తన్న డంతో కింద పడిపోయాడు. అనంతరం అతడిపై దాడికి మిగతా 2లో..




# ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలు

- హాజరుకానున్న సిఎం, పలువురు రాష్ట్ర మంత్రులు
- రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ

4లో

# శభాష్ హనీ...

- జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



మదిర, కెరటం న్యూస్ ప్రతినిధి

జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని బోల్లేద్దు హనీ (సీఓఈ దానవాయిగూడెం ఖమ్మం, మిగతా 2లో..

# గూడెంలో బీజేపీ జోష్...

(మొదటిపేజీ తరువాయి..)

సుజాత నగర్ మండలం నాయకులగూడెం వద్ద ఆయనకు కార్యకర్తలతో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగు చ్ఛాన్ని అందజేశారు. అనంతరం కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ ద్వారా నాయకులగూడెం నుండి చుంచుపల్లి మీదుగా కొత్తగూడెం, గణేష్ టెంపుల్, దుర్గా టాకీస్ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. దారిపొడవునా వినోద్ రావు ప్రజలకు అభివాదం చేశారు. ప్రచార రథం మీద ఉన్న వినోద్ రావు కు ప్రజలు అభినందన పూర్వకంగా అభిమానంతో చేతులు ఊపి ఆనందం తెలిపారు. బీజేపీ కార్యకర్తల నినాదాలతో జిల్లా కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా అధ్యక్షులతో పాటు అభ్యర్థి తాండ్ర వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్ రావును గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వినోద్ రావు మాట్లాడుతూ- ఈ గడ్డ బిడ్డగా తాను 30 ఏళ్ల పాటు వ్యాపార, సాంకేతిక, సేవా రంగాల్లో గడించిన అనుభవంతో సేవ చేయాలన్న




స్పష్టమైన విజన్ తో ఉన్నట్లు చెప్పారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఐ ఐ ఎం లలో విద్యాభ్యాసం చేసిన నిపుణులు, అనుభవజ్ఞుల తో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తానని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. కొత్తగూడెం ప్రజలకు ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ చేస్తానని పేర్కొన్నారు. ఎన్ ఎం డీ సీ ఆధీనంలో ఉన్న 600 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ క్లస్టర్, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వంటివి తన అజెండాలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సుమారు 12000 కోట్ల నిధులతో జాతీయ రహదారాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, గ్రామాలతో పాటు పట్టణాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధుల క్రింద సిసి రోడ్లు, సైడ్ కాలువలు, క్రీడా ప్రాంగణాలు, వివిధ రకాల సంక్షేమ పథకాలకు భారీ ఎత్తున నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని అన్నారు. ఈసారి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మరిన్ని నిధులతో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వరరావు, కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్, మాడివి రవి, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రాజేష్ నాయక్, రాపాక రమేష్, పోలోజి క్రాంతి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ హనీ...

(మొదటిపేజీ తరువాయి..)

టీఎస్‌డబ్ల్యూ అర్ఎస్ స్కూల్ నందు 9వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఈనెల మార్చి 31 నుంచి ఏప్రిల్ 3 వ తారఖు వరకు బీహార్ రాష్ట్రం పాట్నా లో జరగబోయే 33 వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా మధిర మండలం (మునగాల)కృష్ణాపురం కి చెందిన బొల్లెద్దు హనీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా హనీకి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# మూఢనమ్మకాలు, మంత్ర తంత్రాలపై అవగాహన కార్యక్రమం

- నాటికలు ప్రదర్శించిన పోలీస్ కళాబృందం





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండల పరిధిలోని చిన్న బంజార గ్రామంలో మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ భూక్య రవి కుమార్ గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందంచే సైబర్ నేరాలు ,మూఢనమ్మకాలు, రోడ్డు భద్రత, గుడుంబా నియంత్రణ, గంజాయి నిర్మూలనపై బుధవారం రాత్రి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందంవారు సమాజంలో జరుగుతున్న మంత్ర తంత్రాల గురించి నాటకాలు రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు. గుట్కాలు పాన్ పరాగ్ లు, అంబర్ లు తినడం వల్ల నోటి క్యాన్సర్ వ్యాధి వస్తుందని అటువంటి వ్యసనాలకు పాల్పడవద్దని వారన్నారు. అనంతరం స్థానిక గార్ల మండల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్, గార్ల, బయ్యారం సిఐ భూక్య రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పిల్లలు చిన్నతనం నుంచి గుట్కాలకు మద్యానికి బానిసలు అవుతున్నారని, ఫోన్లో ఆన్లైన్ గేమ్ల ద్వారా తమ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు పోగొట్టుకుంటున్నారని, మద్యం మత్తులో కుటుంబ కలహాలకు కారణమవుతున్నరని,యువకులు గ్రామానికి ఆదర్శంగా ఉండి అభివృద్ధి బాటలో నడిపించేలా వారు ముందుకు నడవాలని మద్యపానానికి గురి అయిన వ్యక్తులకు దాని వల్ల కలిగే నష్టాలను వారికి తెలియజేసి అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండేవిధంగా వారికి చైతన్యవంతులు చేయలని, గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరిగినా పోలీస్ వారికి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# కామ్రేడ్ పాతూరి రామయ్య గుండెపోటుతో మృతి



- నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పార్థసారథి..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గురువారం గార్ల మండలంలోని మద్దివంచ సిపిఐ మాజీ శాఖ కార్యదర్శి కామ్రేడ్ పాతురి రామయ్య గుండెపోటుతో మరణించారు కామ్రేడ్ పాతూరి రామయ్య పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి మాట్లాడు తూ కామ్రేడ్ పాతూరి రామయ్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. వారు పార్టీకి చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. గతంలో వారు ఎస్ఎంసి ఛైర్మెన్ గా కూడా పని చేశారని ఆ రోజుల్లో కూడా పాఠశాల అభివృధి కోసం, గ్రామా అభివృధి కోసం ఎనలేని కృషి చేశారని వారి కృషి మరువలేనిదని వారి కుటుంబా నికి పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంబుల జితేందర్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,రాగం రమేష్, బిక్షమయ్య, మాగం లోకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడి..

(మొదటిపేజీ తరువాయి..)

పాల్పడ్డారు. స్థానికులు అప్రమత్తం కావడంతో నుంచి కార్ తో సహపరారయ్యారు. దీంతో హఠాత్ పరిణామం నుంచి తెరుకున్న క్రైమ్ రిపోర్టర్ శ్యామ్ నల్లి వెంటనే ఖానాపురం హవేలీ స్టేషన్ అధికారికి, ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కి సమాచారం అందించడంతో అప్రమత్తమైన పోలీసు లు మూడు గంటలలోపే రిపోర్టర్ పై దాడి అనంతరం సూర్యాపేట వైపు కార్లో వెళుతున్న నిందితులను చాకచక్యంగా కూసుమంచి సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఓవరాల్ పెట్రోలింగ్ ఇంచార్జిగా ఉన్న టూ టౌన్ సీఐ బాలకృష్ణ పారిపోతున్న నిందితుల ను తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం క్రైమ్ రిపోర్టర్ శ్యామ్ నల్లి ఫిర్యాదు మేరకు ఖానాపురం హవేలీ ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాండ్ల నగదు చెల్లింపులో జాప్యమెందుకు...?


- ఆర్టీసి కార్మికుల మనో భావాలతో ఆటాడుతున్న యాజమాన్యం
- ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అప్పారావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆర్టీసి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్షా పూరిత ధోరణి అవలంభిస్తుందని బాండ్లకు సంబంధించిన నగదు చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల చెల్లింపుకు సంబంధించి రూ. 281 కోట్లను విడుదల చేసి 40 రోజులు గడుస్తున్నా కార్మికులకు నగదు ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం రీజియన్ అత్యవసర సమావేశం గురువారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాటి అప్పారావు మాట్లాడుతూ బాండ్ల చెల్లింపు విషయంలో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా ఆర్టీసి యాజమాన్య వైఖరి ఉందని కొంత భాగాన్ని సీనియార్టి ప్రకారం చెల్లిస్తామని చెప్పినా ఒక్క పైసా కూడా చెల్లించలేదన్నారు. ఎందుకు చెల్లించడం లేదో యాజమాన్యం కార్మికులకు తెలియజేప్పాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్మికుల మనోభావాలతో యాజమాన్యం ఆటలాడుతుందని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అప్పారావు పిలుపునిచ్చారు. యాజమాన్యం స్పందించక పోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. తొలిదశలో డిపో మేనేజర్లకు వినతి పత్రాలు అందజేస్తామని అప్పటికి యాజమాన్య వైఖరిలో మార్పు రాకపోతే ఆందోళన చెపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు డి. జగన్నాథం, వి. బుచ్చిబాబు, ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపోల అధ్యక్ష, కార్యదర్శులు గోపాలరావు, నాగులమీరా, రఘురాం, రాంబాబు, ఆర్. నాగేంద్రసింగ్, కె. నాగభూషణరావు, రాయప్ప, సుందరం, రమణారావు, మధు, పవన్, లాజర్, హరినాథ్ బాబు, రమాదేవి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణంలో రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సునీత దంపతుల కుమార్తె హరిక ,విద్యాధర సాయి మోహన్‌ల వివాహ్ నికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల నాయకులు నిడమనూరు వంశీ. పులిబండ్ల చిట్టిబాబు,ఆవుల కిరణ్, ఆవుల శ్రీనివాసరావు,పత్తేపరపు సంగయ్య, ఆదిమూలం శ్రీనివాస్,జింకల కోటేశ్వరరావు, గూండా వీరారెడ్డి, ఎస్కే జాంగిర్, ఎస్ కే బాజీ. బండారు నరసింహారావు. సంపసాల రామకృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ ప్రభాకర్



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నాలుగు ఫ్యాన్లు నాలుగు ట్యూబ్ లైట్లు చార్జింగ్ పెట్టేందుకు సాకెట్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి అందులో నీళ్ళు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేసే విధం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాథమిక పాఠశాలకి 25 వేల రూపాయలు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయలు అడ్వాన్సుగా మంజూరు చేయటం జరిగింది అన్నారు.

## నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురువారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం సారథినగర్ లోని గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన పిల్లి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి, వాసవి గార్డెన్స్ లో జరిగిన సారిక పాపారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామంలో సంగబత్తుల లక్ష్మారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.

## సీతంపేటలో గుడుంబా స్వాధీనం

### వ్యక్తిపై కేసు నమోదు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గురువారం గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ సిబ్బందితో సీతంపేట గ్రామ పంచాయతీలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సీతంపేట గ్రామానికి చెందిన ధరావత్ శివాజీ తన ఇంటి వద్ద సుమారు 6 లీటర్ల గుడుంబా కలిగి ఉండగా రైడ్ చేసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి సదరు శివాజీ పై కేసు నమోదు చేయడం జరిగిందని గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ తెలిపారు...

## గార్ల మండల కేంద్రంలో బ్రదర్స్ హోటల్ ప్రముఖులు ప్రారంభించారు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గురువారం గార్ల మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో వర్తక సంఘం భవనం ఎదురుగా బ్రదర్స్ బిర్యానీ భోజనం హోటల్ ను ప్రముఖులు ప్రారంభించారు, ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు గూగులోత్ రమేష్ మాట్లాడుతూ మా హోటల్లో భోజనం, బిర్యానీలు, వండిన కూరలు సరసమైన ధరలకే కస్టమర్లకు అందిస్తామని తెలిపారు

## కాంగ్రెస్ మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

ఆల్ ఇండియా కాంగ్రెస్ నేత కాంగ్రెస్ మాజీ ఎంపీ, పాత తరం నాటి ప్రముఖ సీనియర్, ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ నాయకులు, మరియు ఎమ్మెల్యేగా, కూడా పనిచేసిన రామ సహాయం సురేందర్ రెడ్డి(93) ని గురువారం ఖమ్మంలోని వారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు గుండా వెంకట్ రెడ్డి తో పాటు తన తోటి చిన్ననాటి స్నేహితులు, రావూరి మోహన్ రావు, మరియు సురేందర్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్న కీర్తిశేషులు అళ్ళ వెంకటేశ్వర రావు గారి రెండవ కుమారుడు అళ్ళ సాంబశివరావుకలిసి పాత, కొత్త విషయాలను జ్ఞాపకం చేసుకుంటు అధికారం లోకి వచ్చిన పిదప, కాంగ్రెస్ పార్టీ ఇల్లెందు, డోర్నకల్, నియోజకవర్గ పార్టీ,%ల% వర్గాల గురించి చర్చించుకున్నారు..

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ ప్రభాకర్



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ పరిశీలించి పాఠశాలలో భోజనం చేశారు.

## కిచక ప్రధాన ఉపాధ్యాయుడు హెచ్ఎంనుకఠినంగా శిక్షించాలి

- విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుల్ని సస్పెండ్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి లక్ష్మణ్




మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక హెచ్ఎంను శిక్షించాలని జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువు బాధ్యత మరిచి కామ పిచాచిగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీల పట్ల హెచ్ఎం అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, గురువు స్థానంలో ఉండి ఇలా వ్యవహరించడం ఏంటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కీచక ప్రధాన ఉపాధ్యాయుడు పై విచారణ చేపట్టి తక్షణమే కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## మానవత్వం చాటిన ఆర్కే ఫౌండేషన్

- అశ్రునయనాలతో నర్సిరెడ్డి మృతదేహం స్వగ్రామానికి తరలింపు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం నిదానపురం గ్రామంలో మిర్చి తోటలో ప్రమాదవశాత్తు రోటవేటర్ కిందపడి మృతి చెందిన రైతు నర్సిరెడ్డి మృతదేహాన్ని సంఘటనా స్థలం నుంచి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం నిదానపురంకు తరలించిన పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం బాధ్యులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలు

- హాజరుకానున్న సిఎం, పలువురు రాష్ట్ర మంత్రులు
- రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టియుడబ్ల్యూజె (ఐజెయు) మూడవ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మే నెల చివరి వారంలో ఖమ్మంలో జరగనున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, వివిధ వర్గాల ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర




మహాసభల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక సమావేశం గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మహాసభల నిర్వహణకు సంబంధించి ఖమ్మంజిల్లాకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మహాసభలు నిర్వహించడం ఖమ్మంలో ఇది మూడోసారి అని గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండు సార్లు మహాసభలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభల నిర్వహణను పురస్కరించుకుని ఏప్రిల్ మొదటి వారంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని దీనికి రాష్ట్ర కమిటీ బాధ్యులు హాజరవుతారని తెలిపారు. - మహాసభలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం చర్చించడం జరుగుతుందని రాంనారాయణ తెలిపారు. ఖమ్మంజిల్లా ఎన్నో ప్రజా ఉద్యమాలతో పాటు చారిత్రిక మహాసభలకు అతిథ్యమిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు పూర్తి సహాయ సహకారాలను అందించి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కమిటీ బాధ్యులు ఎన్. వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నాయకులు నలజాల వెంకట్రావు, శివానంద,ఎం.పాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్, కూరాకుల గోపి, వై. మాధవరావు, ఎస్ కె -మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామ పురుషోత్తం, జనార్ధనాచారి, మేడి రమేష్, భవాని సింగ్, ఆలస్యం అప్పారావు, - ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్, రవికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడికి యూనిటీ ఆఫ్ మాల ఖండన




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఒక దినపత్రిక లో క్రైం రిపోర్టర్గా పని చేస్తున్న" నల్లి శ్యామ్" పై రౌడీ మూక చేసిన దాడిని ఖమ్మం జిల్లా కమిటీ మరియు యూనిటీ ఆఫ్ మాల టూ టౌన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడి చేసిన నిందితులపై చట్టరీత్యా కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. బుధవారం రాత్రి నల్లి శ్యామ్ తన విధులను ముగించుకొని ధంసలాపురంలోని తన ఇంటికి వెళ్తున్న సమయంలో కారుతో ఢీ కొట్టి,కత్తులతో పొడవడానికి గద్దల ప్రవీణ్ మరో నలుగురు రౌడీ షీటర్లు ప్రయత్నించారని,శవాన్ని మాయం చేస్తామని బెదిరించారని కమిటీ తెలిపింది.ఈ విషయం పై శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా. తక్షణమే స్పందించిన పోలీసులు రౌడీ మూకల కారును వెంబడించి పాలేరు సమీపంలో ఇద్దరూ రౌడీ మూకలను అదుపులోకి తీసుకున్నారని వారు తెలిపారు. బోగస్ రుణాలపై నిజాలు నిర్భయంగా రాసిన నల్లి శ్యాంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పారిపోయిన మిగిలిన వారిని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ దాడి సంఘటన పై జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు టూ టౌన్ యూనిటీ ఆఫ్ మాల కమిటీ అధ్యక్షుడు మోదుగు వేణు ప్రధాన కార్యదర్శి జమ్మి వీరబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ తురక నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షుడు చింతమాల సుందర్రావు శ్యాం పై జరిగిన దాడి సంఘటనపై తక్షణమే స్పందించి నిందితులను శిక్షించాలని ముఖ్య నాయకులు అందరు డిమాండ్ చేశారు.

## మెట్టు వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు, రోడ్స్ డవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్-శ్రీవిద్యల కుమారుడు అనురాగ్ పెళ్లి పర్శ వీరన్న-రజితల కూతురు సంఘవితో గురువారం ఘనంగా జరిగింది. వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న వెంకటేశ్వర గార్డెన్స్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్, సన్నిహితులు సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు,కూసం



శ్రీనివాసులు,ఆవుల రామారావు,వేం రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరై నూతన వధూవరులు అనురాగ్-సంఘవిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధూవరుల తల్లిదండ్రులు శ్రీనివాస్-శ్రీవిద్య, వీరన్న-రజిత,వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చలి వేంద్రం ప్రారంభించిన పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు తారకరామ ఆటో నగర్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎన్నెస్పి రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఇలాంటి చలివెంద్రాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం తారకరామా ఆటో నగర్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన ఈ చలివెంద్రాల వల్ల ప్రజలు దాహర్దిని కొంత వరకు తీర్చుకోవచ్చు.. ఈ కార్యక్రమంలో ఓబీసీ నగర కాంగ్రెస్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, తారకరామా ఆటోనగర్ అధ్యక్షులు రవి, సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జునరావు, గంట భీమయ్య, గంగారపు శ్రీనివాసరావు, బెజ్జంకి రాములు, మాజీ కౌన్సెలర్ సింగం అంజయ్య, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్,27వ డివిజన్ అధ్యక్షులు కేశబోయిన శ్రీశైలం,షేక్ రజి,48వ డివిజన్ అధ్యక్షులు భోజెడ్ల సత్యనారాయణ, రవీంద్ర, జాకీర్ తాళ్లూరి సాయి కిరణ్,మరియు ఆటోనగర్ బాధ్య లు, వారితో పాటు కాంగ్రెస్ నగర నాయకులు ఎమ్మె రామకృష్ణ, 46వ డివిజన్ ఓబీసీ అధ్యక్షులు తుపాకుల మధు, దయ్యాలా నాగేశ్వరావు, బండ రవి, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**కెరటం న్యూస్ మార్చి 28 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం కే వీరభద్రపురం గ్రామంలో గత కొద్ది రజులుగా నిర్వహిస్తున్న మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బహుమతులు అందజేసారు ఈ టోర్నమెంట్లు విన్నర్ గా నిలిచిన డి కొత్తూరు టీం కి ప్ రన్నర్ గా నిలిచిన కే మారేడు బాకా టీములతో పాటు మూడవ విజేతగా నాలుగవ విజేతగా



నిలిచిన అంజు బాకా సుబ్బారావు పేట టీమ్స్ కి ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన . మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి మక్కువ పెంచుకోవాలని క్రీడారంగంలో రాణిస్తూ అనేక ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని అన్నారు. యువత తప్పుదారి పట్టకుండా క్రీడల మీద ఆసక్తితో మెలిగి ఇలాంటి టోర్నమెంట్లో పోటీపడి విజయం సాధించే దిశగా కృషి పట్టుదల పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, దుమ్ముగూడెం మండలం మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు

# అనాసాగరంలో సిపిఎం పోరాటానికి స్పందన నూతన మంచినీటి బోరు ఏర్పాటు చేసిన అధికారులు

**నేలకొండపల్లి కెరటం న్యూస్ మార్చి 28:** మండలంలోని అనాసాగరం గ్రామంలో మంచినీటి ఎద్దడిపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా చేసిన పోరాటం ఫలించింది. ఎట్టకేలకు అధికారులు స్పందించి గ్రామంలో త్రాగునీటి ఎద్దడిని నివారించేందుకు నూతన మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా గ్రామంలో త్రాగునీటి ఎద్దడితో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంపై సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు సమస పరిష్కరించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. గతంలో స్థానిక అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంపై మండల



పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల గ్రామస్తులను సమీకరించి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఆర్డబ్ల్యూఎస్ కమిషనర్ స్థానిక అధికారులను పిలిచి అనాసాగరం గ్రామంలో తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో స్థానిక అధికారులు స్పందించారు. ఎట్టకేలకు సుమారు లక్ష 70 వేల రూపాయలతో మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో ప్రస్తుత వేసవిలో మండుతున్న ఎండల నుండి ఉపశమనం పొందేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అధికారులు పనితీరు పట్ల సిపిఐ(ఎం) గ్రామ శాఖ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# అక్రమార్కులపై అక్షర సమరం ఆగదు

- దాడి పై స్పందించి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం
- జర్నలిస్టు నల్లి శ్యామ్



**ఖమ్మం క్రైం, కెరటం న్యూస్ ప్రతినిధి**

నేను గత 15 ఏళ్లుగా వివిధ పత్రికల్లో క్రైమ్ రిపోర్టింగ్ చేస్తూ వస్తున్నాను.. నా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై, అక్రమాలపై తీగ లాగి డొంకను కదిలించాను. అనేక కుంభకోణాలను బయటకు తీసుకొచ్చాను. అక్రమాలపై అక్షర పోరాటం చేస్తున్న నన్ను బెదిరింపులకు గురి చేయడం , నాపై దాడికి పాల్పడటం చేస్తున్న అరాచక శక్తుల కు వారికి తెర చాటుగా సహాయ సహకారాలు అందిస్తున్న శిఖండిల తాటాకు చప్పుళ్లకు నేను భయపడే వాడిని కాదు. నిజాలను నిర్భయంగా, ఆధారాలతో సహా ముందు ముందు కూడా మరింత రెట్టించిన ఉత్సాహంతో పరిశోధనాత్మక కథనాలు అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను..

నాపై దాడి జరిగిందని తెలిసిన వెంటనే స్పందించి మద్దతు తెలిపిన నా తోటి జర్నలిస్టు మిత్రులకు, పెద్దలు యూనియన్ నాయకులకు, పాదాభివందనం. ముందు ముందు కూడా మీ సహాయ సహకారాలు నాకు ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**ఖమ్మం పోలీస్‌కు సెల్యూట్.**

నిన్న రాత్రి 11:30–12 గంటల సమయంలో నాపై దుండగులు దాడి చేసిన వెంటనే .. సమాచారాన్ని ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి సార్‌కు, ఖానాపురం హవేలి ఎస్‌హెచ్‌ఓ భాను ప్రకాష్ గారికి సమాచారం అందించాను. వెంటనే స్పందించిన ఏసిపి రమణమూర్తి గారు ఓవరాల్ పెట్రోలింగ్ ఇన్చార్జిగా ఉన్న టూ టౌన్ సీఐ బాలకృష్ణ గారిని దాడి జరిగిన ఘటన స్థలానికి 10 నిమిషాల లోపే పంపించారు. అనంతరం నేను వచ్చిన వారి వివరాలు, వారి వాహనం, ఫోన్ నెంబర్లు సిఐ గారికి చెప్పడంతో.. ఒక అనుమానితుడిని వెంటనే అదుపులోకి తీసుకుని అతని సమాచారంతో నాపై దాడికి పాల్పడిన వ్యక్తుల సమాచారాన్ని కనుగొని సూర్యాపేట వైపు వెళుతున్న వారిని తెల్లవారుజామున మూడు గంటల లోపే అదుపులోకి తీసుకోవడం, వారిని విచారించడం నా ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి చట్ట పరిధిలో నాకు న్యాయం చేసారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ గారు ఆదేశాలతో ఖమ్మం టౌన్ ఏసిపి గారు, ఖమ్మం టూ టౌన్ సీఐ బాలకృష్ణ గారు, ఖానాపురం ఎస్సై సంతోష్ గారు ఫిర్యాదు చేసిన వెంటనే అప్రమత్తమై, స్పందించి తక్షణ చర్యలు చేపట్టినందుకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పోలీసులకు నా కృతజ్ఞతలు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం

**కెరటం న్యూస్ మార్చి 28 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీ సీతానగరం గ్రామం జయంతి కాలనీలో చెందిన వృద్ధ దంపతులు కొప్పుల నీలం ఇల్లు బుధవారం సాయంత్రం సార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వగా ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిస్సయ స్థితులు కొప్పుల నీలం కుటుంబం ఉన్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని కలిసి ఆ కుటుంబా నికి బాసటగా నిలిచారు భద్రాచలం మాజీ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాలు మేరకు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ తెల్లం



వరలక్ష్మి ఎంపీటీసీ తెల్లం భీమరాజు చేతుల మీదగా 5000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా ప్రమాద బాధిత వృద్ధ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమచినేని వినీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుబుద్ది దేవా, బత్తుల శోభన్ బాబు, ధనగం రఘు,సవలం భద్రయ్య, జలకర స్వర్ణ లత పోడియం మురళి, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది ఇసుకను ప్రజల అవసరాలకు వాడుకునేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి

**కెరటం న్యూస్ మార్చి 28 దుమ్ముగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాల రీత్యా ఉచితంగా ఇసుక వాడుకొనే అవకాశం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని కానీ ఉచితంగా ఇసుక వాడు కునేందుకు ప్రభుత్వం పెట్టిన షరతులు ప్రజలకు నష్టం చేకూర్చేలా ఉన్నాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పేర్కొంది ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధి చిన్నార్ల గూడెం గ్రామంలో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వాగుల నుండి మాత్రమే ప్రజల అవసరాలకు ఇసుకను తీసుకొని వాడుకోవాలని ప్రభుత్వం పెట్టిన షరతు సరైంది కాదనీ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు వాగులలో మాత్రమే ఉచితంగా ఇసుక వాడుకోవాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు వాగుల్లో లభించే ఇసుకలో నాణ్యత ఉండదనీ దానితో పటిష్ఠమైన నిర్మాణం చెయ్యడం సాధ్యం కాదనీ అన్నారు వాగులు అన్ని గ్రామాలకు ఉండవని మరి వాగులు లేని ప్రాంతాల లోని ప్రజలు ఇసుక అవసరాలు ఎలా తీర్చుకోవాలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు గోదావరి నదిలో నాణ్యమైన ఇసుక లభిస్తుందని ఆ ఇసుక తో ఇంటి నిర్మాణాలు గానీ ఇతర నిర్మాణా లు గానీ చేపడితే ఇల్లు పదికాలాలపాట పటిష్టంగా ఉంటాయని అన్నారు గోదావరి మరియు ఇతర నదుల నుండి కూడా ఇసుక ను ప్రజల అవసరాల నిమిత్తం ఉచితంగా వాడుకొనే అవకాశం ప్రభు త్వం కల్పించాలనీ ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అవకత వకలకు అవకాశం లేకుండా ఇసుక దోపి డీ జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టి ప్రజలకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం నిర్వహణను కొనసాగించాలనీ ఆయన ప్రభుత్వం అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ దుమ్ముగూడెం మండల కార్యద ర్శి దాసరి సాయన్న డివిజన్ నాయకులు మునిగెల శివప్రశాంత్, మునేశ్వరరావు, రామశెట్టి, కన్నయ్య, బుజ్జి బాబు, పున్న మ్మ, లక్ష్మి, రత్తమ్మ తదితరులుపాల్గొన్నారు.

- విచ్చల విడిగా ఆస్పత్రుల నిర్వహణ...
- పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు
- ఒక చరిత్ర కలిగి న ఐఎంఏ కు మచ్చ తెచ్చేలా కొందరి చర్యలు
- నకిలీ వైద్యులతో రోగులను దోచుకుంటున్న వైనం
- డీఎంహెచ్ఓ తనిఖీలో వెల్లడైన నిజాలు
- పలు ఆస్పత్రులు సీజ్ చేసిన డీఎంహెచ్ఓ
- అక్రమాలను సహించం..డీఎంహెచ్ఓ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్









# ఖమ్మం కేంద్రంగా కాసుపత్రులు

మన గుండెల మీద స్టెత్ పెట్టినప్పుడు..మందుల చీటీ రాసినపుడు..సూది మందు వేసినపుడు..చెయ్యెత్తి ఎక్స్‌రే ఫిల్మ్‌ను చూసినపుడు..ఆపరేషన్ బల్లమీద మరేం పర్వాలేదని రోగికి ధైర్యం చెప్పినప్పుడు.. డిశ్చార్జీ సమయంలో ఇక నుండి జాగ్రత్తగా ఉండండి.. అని భుజంపై చెయ్యేసి చెప్పినప్పుడు..మన కండ్ల ముందు వైద్యుని రూపంలో ఉన్న ఒక దేవుడినే చూస్తాం.. అందుకే వైద్యో నారయణోహరి: అంటారు.. మరి అలాంటి దేవుళ్లే కొందరు కాసులకు కక్కుర్తి పడి గర్భస్త శిశువులను చిదిమేస్తే.. వైద్య వృత్తికి సంబంధం లేని వ్యక్తులు వైద్యులుగా చెలామణి అవుతూ.. ఉద్యమాల గుమ్మం ఖమ్మం నగరం నడిబొడ్డున తమ వికృత రూపం ప్రదర్శిస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇబ్బడి ముబ్బడిగా అస్పత్రులు నెలకొల్పి ఏమాత్రం అనుమతుల్లేకుండా. నకిలీ వైద్యులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే.. మరీ ముందడుగేసి గర్భస్త శిశులను పరీక్షించి, ఆడ మగా అంటూ చెప్పకూడని విషయాలు బయటికి చెపుతూ ప్రభుత్వ నిబంధనలు, గౌరవ న్యాయస్థానం ఆదేశాలు గాలికొదిలేస్తే.. అంతెందుకు.. గడువు ముగిసిన మందులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటుంటే వారిని ఏమనాలి..? అందుకే ఖమ్మం నడిబొడ్డున యదేచ్ఛగా జరుగుతున్న ఈ వికృత చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అనేక ఫిర్యాదులు అందాయి. పక్కా సమాచారంతో డీఎంహెచ్ఓ డా.మాలతి తన సిబ్బందితో కలిసి వెళ్లి గర్భ విచ్ఛిత్తికి పాల్పడుతున్న ఆస్పత్రిపై దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్ చేశారు. అదే హాస్పిటల్ పక్కన పాజిటివ్ హెూమియోపతి పేరుతో ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్‌పై వచ్చిన ఫిర్యాదులపై మందులు తనిఖీ చేసి సీజ్ చేశారు.


**పేరుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేసేవి అబార్షన్లు..**

పలువురి ఫిర్యాదులతో తనిఖీకి వెళ్లిన డీఎంహెచ్ఓ డా.మాలతికి హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉన్నట్టుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా పెద్ద బోర్డు ఏర్పాటు చేసి అందులో యదేచ్ఛగా అబార్షన్లు చేస్తున్నట్టు గుర్తించారు. అందునా సరైన వైద్యులు లేకపోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగింది. దీంతో వెంటనే స్పందించిన డా.మాలతి సదరు హాస్పిటల్‌ను సీజ్ చేసి తాళం వేయించారు. ఇలా ఖమ్మం గుమ్మంలో నానాటికీ పెరుగుతున్న ప్రయివేటు వైద్య రంగాన్ని కొందరు కేటుగాళ్లు డబ్బు సంపాదనే ధ్యేయంగా ఖమ్మం నగరానికి మాయని మచ్చ తెస్తున్నారు.

**ప్రయివేటు వైద్యరంగానికి మచ్చ తెస్తున్న కేటుగాళ్లు..**

విద్య, వైద్య రంగాల్లో జంట నగరాలకు దీటుగా ఖమ్మం జిల్లా కేంద్రం నానాటికీ విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే వైద్య రంగంలోనూ అనేక రకాల ఆస్పత్రులు ఖమ్మం కేంద్రంగా నాణ్యమైన వైద్యం

అందిస్తూ ప్రభుత్వ మన్ననలు అందుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాయి. అందుకు గాను ప్రయివేటు వైద్య రంగానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బాధ్యతగా వ్యవహరిస్తూ ఒక మంచి వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. కానీ కొందరు ధనార్జనే ధ్యేయంగా ఐఎంఏకు ఏమాత్రం సమాచారం లేకుండా, పుట్టగొడుగుల్లా పుట్టి ప్రజల జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. ఈ కోవలోకి వచ్చినవే ఇప్పుడు మనం చర్చించుకున్న ఉదంతాలు. కోవిడ్ మొదటి దశ, రెండో దశలో జిల్లాలో అనేక మంది కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వేళ ఖమ్మం జిల్లా ఐఎంఏ బాధ్యతగా వ్యవహరించింది. మానవత్వంతో ప్రయివేటు వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా కోవిడ్ సమయంలో వైద్య సేవలు అందించారు. జిల్లా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు గాను టెలిమెడిసిన్‌ను నిర్వహించి రాష్ట్రంలోనే సాక్షాత్తూ ముఖ్యమంత్రి, పలువురు మంత్రుల చేత ప్రశంసలు అందుకుంది. ఇలాంటి ఐఎంఏకు మచ్చ తెచ్చేలా కొందరు గుర్తింపులేని హాస్పటల్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో చులకన భావం కలిగిస్తున్నాయి.



**పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు...**

ఇక సంతానం లేని దంపతుల కలలు సాకారం చేస్తామని పెద్దపెద్ద హెూర్డింగులతో ఖమ్మం నగరం అంతటా కలర్ ఫుల్ ప్రకటనలు గుప్పిస్తూ సంతానం కోసం కోటి ఆశలతో వచ్చే దంపతులను నిలువు దోపిడీ చేస్తున్నట్టు ఏకంగా రాష్ట్ర స్థాయి వైద్యారోగ్య శాఖ అధికారులకు, కమిషనర్‌కు పలు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఇటీవల ఖమ్మంలో హైదరాబాద్ బృందం మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఖమ్మంలో ఫెర్టిలిటీ సెంటర్ల పేరుతో జరుగుతున్న దారుణాలు గుర్తించి అవాక్కయ్యారు. పక్కాగా అనుమతులు ఉన్నది కేవలం ఆరు లోపే ఉంటే అనధికారికంగా 15 ఆస్పత్రుల వరకూ ఉండటం విశేషం. వీరంతా పూర్తిస్థాయి అనుమతుల్లేకుండా.. ఇటీవలే పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాం..డీడీలు తీశాం.. అతిత్వరలోనే అనుమతి వస్తుందన్న సాకుతో పక్కాగా సంతానం లేని దంపతులతో బిజినెస్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల కండ్ల ముందే సంతాన సాఫల్య కేంద్రం పేరుతో వెలిసిన భారీ హెూర్డింగులను పట్టించుకోని అధికారులు తీరా హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందం తనిఖీకి రావడంతో అప్పటికప్పుడు పర్యవేక్షించి తూతూ మంత్రంగా రెండు ఫెర్టిలిటీ సెంటర్లకు అనుమతులు సరిగా లేవని సీజ్ చేశారు. కానీ వీటికన్నా లక్షల రూపాయల వ్యాపారం చేసే ఫెర్టిలిటీ సెంటర్లు ఇంకా పదిహేను వరకూ ఉన్నాయని అధికారులు గుర్తించక పోవడం బాధా కరమని చర్చ జరుగుతోంది. చాలా మంది అసలు వైద్యులే లేకుండా కేవలం గైనకాల జిస్టుల తోనే దర్జాగా సంతాన సాఫల్య కేంద్రం అని బోర్డులు పెట్టి సంతానం లేని దంపతులే టార్గెట్‌గా వారి పీఆర్ఓలను గ్రామాల్లోకి పంపి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వైద్యాన్ని వ్యాపార మయం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. అందుకే ఖమ్మం నగరంలో విచ్చల విడిగా సంతాన సాఫల్య కేంద్రంగా పేరు చెప్పుకుని కాసులు పిండుకుంటున్న ఆస్పత్రులపై తనిఖీలు చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు.

**అక్రమాలకు పాల్పడిన ఆస్పత్రులను వదలం....**
**డా. మాలతి, డీఎంహెచ్ఓ, ఖమ్మం**

ఖమ్మం నగరంలో గతం కన్నా భిన్నంగా పలు ఆస్పత్రులు అనుమతుల్లేకుండా, సరైన పత్రాలు లేకుండా, కొన్ని ధృవీకరణ పత్రాల్లేకుండా అస్పత్రులు నిర్వహిస్తున్నట్టు రుజువైంది. ఒకటి రెండు చోట్ల అబార్షన్లకు పాల్పడుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి వాటిపై చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ఫెర్టిలిటీ సెంటర్లపై కూడా తనిఖీలు జరిగాయి. ఇప్పుడు మరికొన్ని ఆరోపణలు వస్తున్న ఆస్పత్రులపై కూడా నిఘా ఉంచాం.. అక్రమాలకు పాల్పడే ఆస్పత్రులను వదిలిపెట్టం.. చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ఇక నుండి నిత్యం ఇలాంటి హాస్పిటళ్లపై నిఘా పెంచుతాం. అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తాం.